

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
10-9-2024
పేజీలు 4
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

కన్నెర్ర చేస్తున్న కడలి

విశాఖలో ముందుకు వచ్చిన సముద్రం కోతకు గురైన బీచ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

విశాఖలోని సాగరతీరం మళ్లీ కోతకు గురైంది. తరచూ సముద్రం ముందుకు చొచ్చుకు వస్తోంది. అలల ఉధృత సాధారణ కంటే అధికమైంది. సముద్ర కెరటాలు ముందుకు వచ్చి తీరం కోతకు కారణమవుతున్నాయి. గతంలో తుపానులు, పెను తుపాను సమయంలోనే ఇలాంటి అల్పపీడనాలు, ఆవర్తనాలు వంటివి ఏర్పడినప్పుడు కూడా కడలి కన్నెర్ర చేస్తోంది. సోమవారం ఆర్కే బీచ్ దగ్గర సముద్రం ముందుకొచ్చింది. అంతేకాదు సముద్రపు అలల తాకిడికి భూమి బీటలు వారింది. అరకిలో మీటర్కుపైగా కోతకు గురైనట్టు తెలుస్తోంది. బీచ్ కోతతో ముప్పు వాటిల్లుతోంది. ప్రకృతి విసత్తులు, మూరుతున్న వాతావరణ పరిస్థితుల్లో తీర ప్రాంతంలో కోత పెరిగిపోతుంది. భీమిలి నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు ఎన్నో ప్రాంతాలు దెబ్బతింటున్నాయి. మత్స్యకార గ్రామాలవద్ద తీరం కొట్టుకుపోతుంది. కోత నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవరసరం ఎంతైనా వుంది.

మరో 48 గంటలు వర్షాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర వాయు. గుండంగా బలపడిందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు, ఇది ఉత్తర, వాయవ్య దిశగా కదులుతోంది. ఒడిశాలోని పూరీకి 70 కిలోమీటర్లు, గోపాలపూర్కు 140 కి.మీ, కళింగపట్నం (శ్రీకాకుళం)కు 240, దిఘా (పశ్చిమ బెంగాల్)కు మిగతా 2లో

అల్లూరి జిల్లాలో విరిగిపడిన కొండచరియలు

ఒకరి మృతి.. ముగ్గురు గల్లంతు -సీలేరు-ధారకొండ మధ్య రాకపోకలకు అంతరాయం

అల్లూరి జిల్లా, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

భారీ వర్షాల కారణంగా అల్లూరి జిల్లా జీకే వీధి మండలం చట్రాయిపల్లి వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా.. ముగ్గురు గల్లంతైనట్లు "సమాచారం. శిధిలాల కింద చిక్కుకున్న నలుగురిని అధికారులు రక్షించారు. పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. సీలేరు ఎస్ఐ అధ్వర్యంలో జేసీబీతో మిగతా 2లో

పరిస్థితి అదుపులోనే ఉంది

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

2 లో

పెద్దేరూ రిజర్వాయర్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం ఉదయం మాడుగుల మండలం, రాయిపాలెం పెద్దేరు రిజర్వాయర్‌ను పరిశీలించారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటమట్టం వివరాలతో పాటు, మిగతా 2లో

పర్యాటక కేంద్రంగా గంభీరం రిజర్వాయర్

నియోజకవర్గంలో నష్టం తెలుసుకోవడానికి పర్యటన -పరిస్థితి అదుపులోనే ఉందన్న ఎమ్మెల్యే గంటా

ఆనందపురం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

గంభీరం రిజర్వాయర్ లాంటి ఆహ్లాదకరమైన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలు పరిశీలిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కుండపోత వర్షాల నేపథ్యంలో గంభీరం రిజర్వాయర్ నీటి మట్టాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చుట్టూ పచ్చని కొండలతో నగరానికి దగ్గర్లో ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో కాటేజీలు నిర్మిస్తే పెద్ద ఎత్తున పర్యాటకులు వస్తారన్నారు. రిజర్వాయర్ వరకు ఉన్న అప్రోచ్ రోడ్డును జీవీఎంసీ సహకారంతో అభివృద్ధి చేస్తామని మిగతా 2లో

అనకాపల్లి నియోజకవర్గంలో నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొణతాల

2 లో

అనకాపల్లిలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్

2 లో

రాష్ట్ర ప్రజల ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబు..

అటువంటి నాయకుడిని చూడలేం : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

నక్కపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

తుఫాన్‌తో పెద్ద ఎత్తున నష్టపోయిన విజయవాడ ప్రాంతంలో ప్రజలకే కాకుండా రాష్ట్రం నుండే ప్రతి ఒక్కరికి మమ్మల్ని ఆదుకోవడానికి సకాలంలో స్పందించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నాడనే ధైర్యం విజయవాడ బాధితులను ఆదుకునే పరిస్థితిని బట్టి తెలుస్తుందని, అక్కడే కాదు మాకు కూడా ఆయన ధైర్యం అని ఆ ధైర్యంతోనే ముందడుగులు వేసామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ అన్నారు. పాయకరావుపేట మండలం తాండవ నదికి వస్తున్న వరద పరిస్థితులను పరిశీలించి నీటిని బయటకు వదిలే పరిస్థితిలో లోతట్ల ప్రాంతపు ప్రజలకు ఏ విధంగా ఆదుకోవాలి వారిని ఏ విధంగా రక్షించుకోవాలి అనేదానిపై నేరుగా ఆమె తాండవ నదిని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులతో వరద పరిస్థితిపై జరిగిన నష్టాన్ని భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై కాకుండా ప్రజల ఆరోగ్య పరిస్థితిపై క్షుణ్ణంగా సమీక్షించారు. గ్రామాల్లో వేగవంతంగా శానిటేషన్ పనులు పూర్తి చేయడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు మిగతా 2లో

పద్మనాభం మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గంటా

పద్మనాభం, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్

పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో తుఫాను ప్రభావత ప్రాంతాలలో సోమవారం మండల టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. మద్దిగ్రామం పల్లిగడ్డ, పాంద్రంగి గ్రామం వద్ద గోస్తనీ నది ప్రవాహాలను, పొట్నూరు గ్రామం వద్ద చప్టాను, కొయ్యపేట గ్రామంలో నేలకూలిన పెంకటిల్లును, బుడ్డవలస ఎస్.సి.కాలనీలో నేలకూలిన పాత పాఠశాల భవనంను ఆయన పరిశీలించారు. అయితే వినియోగంలో లేని శిధిలావస్థకు చేరుకున్న పాత పాఠశాల భవనంను ఇంతవరకు కూల్చకపోవడంతో ఎంఈఓలు రమణ, బాబూలాల్ పై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనం కూలిన సమయంలో పిల్లలుగాని ,గ్రామస్థులు గాని ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన తీవ్ర స్థాయిలో మిగతా 2లో

వరద మృతులంతా ప్రభుత్వ హత్యలే...!

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్



విజయవాడ వరదల సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు చాలా బాధాకరమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీచ్ రోడ్డులోని బొత్స సత్యన్నారాయణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరద మృతులంతా ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. వరదలు వచ్చినప్పుడు ప్రజలను ప్రభుత్వం కాపాడాలని, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన విజయవాడ విపత్తు సంభవించిందని ఆరోపించారు. చంద్రబాబుకు పబ్లిసిటి మీద ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలను రక్షించడం మీద లేదని ఆరోపించారు. బుడమేరు కాలువ నుంచి వరద వస్తుందని తెలిసి డీఈ చెప్పిన మాటలు లెక్క చేయలేదని, 20 గంటల ముందు వరద వస్తుందని తెలిసి కూడా స్పందించలేదని మరి కొంత మంది అధికారులు చెప్పారని వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చాక వరదలుపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. వరదల నిర్లక్ష్యంపై ప్రభుత్వం స్పందించాల్సి ఉందన్నారు. చంద్రబాబు అమరావతిలో ఉన్నారు కాబట్టి వరదలు రావనుకున్నారా.. అని ప్రశ్నించారు. మునిగిపోతారని తెలిసి కూడా ప్రజలను వదిలేస్తారా అన్నారు. పడవలను వైఎస్ ఆర్సీపీ నాయకులు వదిలేసారని తాజాగా బురద జల్లుతున్నారని, ఇప్పుడు ప్రభుత్వం మీదే కదా అధికారంలో ఉంది విచారణ చేయండి అని సవాల్ చేశారు. కేవలం ప్రచారం కోసమే జేసీడీలపై చంద్రబాబు తిరిగారని... ఆరోపించారు. అనకాపల్లి జిల్లాలో వర్షాలకు పంటలు మునిగిపోయాయని, అయితే మిగతా 2లో

కైలాసగిరి కొండపై టూరిస్టు బస్సు ప్రమాదం

బ్రేక్స్ ఫెయిల్యూర్‌తో గోడను గుద్ది ఆగిన వైనం - మొదటి మలుపు తిరుగు తుండగా ప్రమాదం -18 మందికి స్వల్ప గాయాలు -చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలింపు -ఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్రలోనే అందాల గిరిగా పేర్గాంచిన కైలాసగిరిపై బస్సు ప్రమాదం జరిగింది. కైలాసగిరి కొండ నుండి క్రిందికి వస్తున్న ఒక టూరిస్ట్ బస్సు ప్రమాదానికి గురై 18 మంది టూరిస్టులకు గాయాలయ్యాయి. బ్రేకులు ఫెయిలై ప్రమాదానికి కారణమైంది. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని వెనువెంటనే కే.జి.హెచ్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటన తెలిసిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మిగతా 2లో

కోతకు గురైన మినీ రిజర్వాయర్

డుంబ్రిగుడ, సెప్టెంబర్9 మేజర్‌న్యూస్

అల్పపీడన ప్రభావంతో మండలంలోని కొర్రాయి మినీ రిజర్వాయర్ వర్షాలతో ముదుములు కోతకు గురైంది. వర్షాలతో రిజర్వాయర్లో సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో ప్రమాద స్థాయికి చేరింది. ముదుములు కోతకు గురవ్వడంతో పంట పొలాలు నీట మునిగాయి. తెదేపా హయంలో నిర్మించిన మినీ రిజర్వాయర్ నిర్వాహణ బాధ్యతను గాలిలో వదిలేయడంతో పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని గిరిజన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ పంచాయతీ సర్పంచి జాములు సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో మట్టి బస్తాలతో ఉద్ధృతి తగ్గించేందుకు చర్యలు చేపట్టారు.

ప్రజా సమస్యలకు చట్టపరిధిలో సత్వర పరిష్కారం

ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధికకు 10 ఫిర్యాదులు : జిల్లా ఎస్పీ దీపిక పాటిల్

అనకాపల్లి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్

ప్రజా సమస్యలకు చట్టపరిధిలో సత్వర పరిష్కారం చేయాలని జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల మిగతా 2లో

ఇది కదా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే!

రూరల్ ఎస్ఐ తేజేశ్వరరావు పై ప్రశంసల వర్షం

అనకాపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్

సమాజంలో పోలీసుల పాత్ర ఎప్పుడూ కీలకమే. లా అండ్ ఆర్డర్‌ను నిత్యం అదుపులో ఉంచేందుకు పోలీసులు వ్యవహరించే తీరు కాస్త కఠినంగానే ఉంటుంది. అందువలనే ఏమో పోలీసులు అంటే సాధారణ ప్రజానీకం ఇప్పటికీ భయం ఉండడం సహజం. కానీ ఇటీవల జిల్లా ఎస్పీగా భాధ్యతలు స్వీకరించిన దీపికా పాటిల్ నేతృత్వంలో అనకాపల్లి జిల్లా పోలీసులు సాధారణ ప్రజానీకానికి దన్నుగా నిలవాలని, కష్టం వస్తె వెంటనే స్పందించి న్యాయం జరిగేలా చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని పలుమార్లు సిబ్బందిని ఆదేశించడంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను జిల్లా పోలీసులు భాధ్యతగా మిగతా 2లో

నేడు, రేపు కూడా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగానే వుండాలి

వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల తాత్కాలిక పునరుద్ధరణ వెంటనే చేపట్టాలి -జిల్లా అధికారులకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్‌న్యూస్

భారీ వర్షాల ప్రభావం మంగళవారం వరకు వుంటుందని జిల్లాలోని అధికారులు, సిబ్బంది యీ రెండు రోజులూ అప్రమత్తంగా వుంటూ ఎక్కడా ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. జిల్లాలో గత రెండు రోజులుగా గ్రామం నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు అంతా అప్రమత్తంగా వ్యవహరించి ముందు జాగ్రత్తలు చేపట్టిన కారణంగా భారీవర్షాల కురిసినప్పటికీ ఎలాంటి ఘటనలకు తావులేకుండా నివారించగలిగామని పేర్కొంటూ రానున్న రెండు రోజులూ అదే అప్రమత్తత కొనసాగించాలన్నారు. జిల్లా లోని మండల, జిల్లా స్థాయి అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ భారీ వర్షాల అనంతరం చేపట్టిన సహాయక చర్యలపై సోమవారం టెలి కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ముఖ్యంగా ఈరోజు నుంచి గణేశ్ విగ్రహాల నిమజ్జనాలు గ్రామాల్లో జరిగే అవకాశం వున్న దృష్ట్యా వాగులు, మిగతా 2లో

రాష్ట్ర ప్రజల ధైర్యం ముఖ్యమంత్రి చంద్రబాబు..

(మొదటి పేజీ తరువాయి)

చేసి వైరల్ జ్వరాలు విజృంభించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడు జిల్లాల్లో జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసేందుకు మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించిన్నట్లు చెప్పారు. అనంతరం స్థానికులు విలేకరులతో మాట్లాడుతూ గత పదిరోజులుగా వర్షాలు,వరదలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని పరిస్థితులు చూస్తేనే చాలా బాధాకరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమర్థవంతంగా వరద బాధితులకు సహాయ సహకారాలు అందించే విషయంలో పది రోజులు పాటు విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి యంత్రాంగం అంతటిని అప్రమత్తం చేసి సేవలందించగలిగామని అటువంటి నాయకుడిని దేశంలో చూడలేమని ఆయనే మా ధైర్యం అని అన్నారు. ఇంతటి పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొన్న వ్యక్తి చంద్రబాబు అని ప్రజలకు ఎటువంటి నష్టం జరగకూడదని ఉద్దేశంతో రాత్రింబగళ్లు కష్టపడ్డారని ఆయన కష్టపడిన తీరని చూసి నాయకుడు అంటే ఈయన అంటూ సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయం అందించే విషయంలో వీఆర్వో స్థాయి దగ్గర నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు స్వచ్ఛంద సంస్థలకు పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వరదలు రావడం దురదృష్టకరం అని అటువంటి పరిస్థితుల్లో సహాయం అందించాల్సింది పోయి ఒక పులిహోర ప్యాకెట్ కూడా పంపిణీ చేయని వ్యక్తి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.ఎంతోమంది దాతలు వరద బాధితులకు సహాయం అందజేస్తుంటే పులిహోర ప్యాకెట్ ఇవ్వని వ్యక్తి మాట్లాడడం వాళ్ళ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి బెంగుళూరు వెళ్లిపోవడం వీళ్ళ మాట్లాడేది ప్రజలకు ఇటువంటి నాయకులు లేకపోవడం అదృష్టవంతులు అయ్యామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న జలాశయాలు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుందని ప్రజలకు అండగా ఉంటామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు కాలువలు వేగవంతంగా పూర్తి చేస్తామని అందుకు అధికారులతో మాట్లాడటం జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ బోట్లు విషయంలో కుట్రకోణం ఉందన్నారు దీనిపైసమగ్ర విచారణ జరుగుతుందని.ఇప్పటికి ఇద్దరిని అరెస్ట్ చేసామన్నారు.చంద్రబాబు ని అక్రమంగా అరెస్ట్ చేసి నేటికి సంవత్సరం అయిందని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి సంబరాలు చేసుకున్నారని ఈ విషయం గుర్తు చేసుకుంటేనే బాధగా ఉందని ఆనాడే ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజులు అయిపోయాయని నిర్ణయించారు అటువంటి తీర్పు ఇచ్చారని అన్నారు. కోటఉరట్ల మండలం పందూరు బ్రిడ్జిని ఇదేసమ్మ వాగు వద్ద కోత గురైన ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. తక్షణమే రాకపోకలుకు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా కలెక్ట్రుకు ఆదేశించారు. ఆమెతోపాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ,ఆర్డిఓ జయరాం, డిపిఓ శిరీష రాణి, తహశీల్దర్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావు, ఈవోపీ ఆర్డి సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, కురందాసు దాసు నూకరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా యువ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, గుటూరు శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, రమా కుమారి తదితరులు ఉన్నారు.

నేడు, రేపు కూడా అధికారులు, సిబ్బంది ..

(మొదటి పేజీ తరువాయి)

చెరువులు, నదులు, కాల్వల వద్దకు యువత వెళ్లి నిమజ్జనాల్లో పాల్గొనేటపుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, యీ విషయంలో పోలీసు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి జాగ్రత్తలు చేపట్టాలన్నారు. యువత చెరువులు, వాగుల్లో సెల్ఫీల కోసం ఉత్సాహంతో లోనికి వెళ్లేటపుడు ప్రమాదాలు జరిగే అవకాశం వుంటుందని, అందువల్ల ఆయా ప్రాంతాల్లో లోనికి వెళ్లకుండా హెచ్చరించాలన్నారు. జిల్లాలో భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు వెంటనే తాత్కాలిక పునరుద్ధరణ పనులు చేపట్టాలన్నారు. వ్యవసాయ పంటనష్టం అంచనాలు రూపొందించేటపుడు అవసరమైతే డ్రోన్లను వినియోగించి పరిస్థితిని అంచనా వేయాలన్నారు. చెరువులు, వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నందున వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయకుండా వాటి వద్ద పహరా ఏర్పాటు చేయాలని, అవసరమైతే రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా అన్ని తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

జిల్లాలో ముమ్మరంగా సహాయక చర్యలు

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో భారీ వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మురికి కాల్వల్లో పూడికతీత పనులు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా వీధులను పరిశుభ్రం చేసారు. తాగునీరు కలుషితం కాకుండా రక్షిత నీటి సరఫరా పథకాల ట్యాంక్ లను క్లోరినేషన్ చేసారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేసారు. పోలీస్, రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో రోడ్లు, కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం అధికంగా వున్నా చోట ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు పహరా ఏర్పాటు చేసారు.

ఉచిత ఇసుక సరఫరాలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

లారీ యజమానులకు అన్ని విధాలా సహకరిస్తాం

-ఇంతవరకు 87 లారీలు రిజిస్ట్రేషన్ : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విజయనగరం, సెప్టెంబర్ 09 :(మేజర్ న్యూస్)

లారీ జయమానులు ఉచిత ఇసుక సరఫరాలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని, ఇసుక సరఫరా సాఫీగా జరిగేలా చూడాలని, లారీ యజ మానులకు జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధా లా సకహరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఉచిత ఇసుక విధానాన్ని క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటోందని, ప్రజలకు మేలు జరిగేలా లారీ యజమానులు సహకరించాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లారీ యజ మానులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వం పాలసీపై అవగాహన కలిగించారు. ఆన్లైన్ ద్వారా వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే ఇసుక కోసం కూడా వినియోగ దారులు ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇంతవరకు 87 వాహనాల రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. ప్రస్తుతం బొబ్బిలి వద్ద 37 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అక్టోబర్లో మరో రెండు స్టాక్ పాయింట్లలో 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందు బాటులోకి రాబోతున్నట్లు తెలిపారు. లారీలు ఇసుక కోసం గంటల తరబడి ఎదురు చూడవలసిన అవసరం లేదని, ఆన్లైన్లో బుక్ చేసుకోగానే ట్యాగ్ చేసిన వాహనదారుని మొబైల్ నెంబర్కు టైం, స్లాట్ ఇవ్వడం జరుగుతుందని, అలాగే ఎప్పటికప్పుడు తెలుగు లో మెసేజ్ అలర్ట్స్ కూడా వస్తాయని, లారీ కెపాసిటీని బట్టి ధర నిర్ణయించడం జరుగుతుందని స్పష్టం చేసారు. కొత్త విధానాలను అమలు చేసేటప్పుడు ఇబ్బందులు ఉంటాయని, లారీ యజమానులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పారదర్శకంగా పాలసీను అమలు చేయడం జరుగుతుందని, సందేహాలుంటే డిప్యూటీ కమీషనర్ తో ఎప్పుడైనా మాట్లాడవచ్చని కలెక్టర్ లారీ యజమానులకు తెలియజేసారు. లారీ లకు చెల్లింపులు ఏజెన్సీ నుండి గానీ, వినియోగదారుని నుండి గానీ వారు కోరుకున్న విధంగానే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం గరిష్టంగా రోజుకు 20 టన్నుల వరకు ఒక వ్యక్తికి ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో సరాసరి రోజుకు 950 మెట్రిక్ టన్నులు బుకింగ్ జరుగుతోందని వివరించారు. లారీ యజమానులు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్తో మాట్లాడి ఇసుక రీచ్లను ఏర్పాటు చేయాలనీ, లారీ యజమానులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రాన్ని సమర్పిం చారు. మణికుమార్, మైన్స్ డి.డి. సూర్య చంద్రరావు, మోటార్వెహికల్ ఇన్స్పెక్టర్లు, లారీ యాజమాన్యంపాల్గొన్నారు.

మరో 48 గంటలు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

290 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా సోమవారం మధ్యా.. హ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటింది. రుతుపవన ద్రోణి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం కేంద్రం వరకు కొనసాగుతోంది. ఈ ప్రభావం తో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రెండు రోజుల్లో ఒడిశా, చతిస్ గాడ్ తో పాటు తెలుగు రాష్ట్రాల్లో మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

అల్లూరి జిల్లాలో విరిగిపడిన కొండచరియలు

(మొదటి పేజీ తరువాయి)

ఘటనా స్థలికి సహాయక బృందం చేరుకుంది. అంతర్రాష్ట్ర రహదారిలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్రాను కలిపే అంతర్రాష్ట్ర రహదారిలో.. నర్సీపట్నం-భద్రాచలం రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. సీలేరు-ధారకొండ మధ్య 12 చోట్ల కొండ చరియలు విరిగిపడినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 16 కి.మీ మేర కొండచరియలు పలు చోట్ల విరిగిపడటంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

స్తంభించిన రాకపోకలు

అల్లూరి జిల్లాలో భారీ వర్షాలు ప్రజలను వణికిస్తున్నాయి. రెండు రోజులుగా చింతపల్లి, రంపచోడవరం ఏజెన్సీల్లో ఎడతెరిపి లేకుండా వాన పడుతోంది. దీంతో రంపచోడవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల, దేవీపట్నం, రామవరం మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి వాగు నీరు భారీగా చేరడంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. సీలేరు ఘాట్ రోడ్లోనూ కొండచరియలు విరిగిపడ్డాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో సూచించారు.

పరిస్థితి అదుపులోనే ఉంది

విశాఖపట్నం, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్

మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలోని ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని, పరిస్థితి అదుపులోనే ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పెందుర్తి మండలంలోని మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్ స్థితిగతులను విశాఖ పశ్చిమ ఎంఎల్ఏ గణబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. అనంతరం రిజర్వాయర్ పరివాహక ప్రాంతాలు, గోపాలపట్నంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రిజర్వాయర్ నీటి మట్టం 61 అడుగులు కాగా, ప్రస్తుతం 57.4 అడుగుల మేర నీరు జలాశయంలోకి చేరిందని అన్నారు. ప్రస్తుతం పరివాహక ప్రాంతంలో వర్షాలు లేనందున ఎటువంటి ఇబ్బంది లేదని, పరిస్థితి అదుపులో ఉన్నట్లు చెప్పారు. జలాశయంకు ఉన్న ఆరు గేట్లకు గాను నాలుగు గేట్ల ద్వారా నీటిని దిగువ ప్రాంతాలకు వదిలేందుకు ఇరిగేషన్, రెవిన్యూ, పోలీస్ శాఖలు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.రాబోయే రోజుల్లో జలాశయం నీటిని పూర్తిగా తాగునీటికి వినియోగించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజలకు అండగా ఉంటాం

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఎంఎల్ఏ గణబాబుతో కలిసి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని, ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, అన్నీ సానుకూలంగా ఉండేవరకు పునరావాస కేంద్రాల్లో ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ఈత కోసం రిజర్వాయర్కు వెళ్లొద్దు

భారీవర్షాల కారణంగా మేఘాద్రి గెడ్డ జలాశయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని, ఇటువంటి పరిస్థితిల్లో ఈత కోసం రిజర్వాయర్ కు ఎవరూ వెళ్ళొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో గోపాలపట్నం తహసీల్దార్, రెవిన్యూ, నీటిపారుదల, పోలీస్ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దేరూ రిజర్వాయర్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత నీటిమట్టం 133.4 మీటర్ల వివరాలను సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్తో పాటు నర్సీపట్నం ఆర్డిఓ జయరామ్,అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా గంభీరం రిజర్వాయర్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వర్షం కారణంగా జరిగిన నష్టం వివరాలను తెలుసుకోవడానికి నియోజకవర్గంలో పర్యటిం చానని వివరించారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి మండలాల్లో కాజ్ వే లపైన వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చూడడంతో పాటు సాధ్యమైనంతగా ఆస్తి, పంట నష్టాలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అదృష్టవశాత్తు నియోజకవర్గంలో భారీ నష్టాలేవీ నమోదు కాలేదన్నారు. వలలు కొట్టుకుపోయి నష్టం జరిగినట్లు మత్స్యకారులు చెప్పారని, ఆ వివరాలను ప్రభుత్వానికి పంపాలని అధికారులకు సూచించానని వెల్లడించారు.

అనకాపల్లి నియోజకవర్గంలో ..

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్

నియోజకవర్గంలో తుఫాను తీవ్రత భారీవర్షల నేపథ్యంలో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొలతల రామకృష్ణ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో నీట మునిగిన పంట పొలాలను గ్రామాల్లో వర్ష తీవ్రతపై నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా సోమవారం అనకాపల్లి మండలం దిబ్బపాలెం, మార్టూరు గ్రామాలలో నీటమునిగిన పంటపొలాలను పరిశీలించి, బాధిత రైతులతో మాట్లాడారు. వారికీ జరిగిన నష్టానికి తగు న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సురక్షిత మంచినీరు ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాలు కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆయా శాఖల అధికారులు ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని తాను కోరుతున్నానని అన్నారు.

అనకాపల్లిలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్

జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాలు ముంపుకు గురైన నేపథ్యంలో అనకాపల్లి పట్టణంలో శంఖరం గ్రామం దగ్గరలో ఉన్న బోజ్జనకొండ పరిసర ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ పరిశీలించారు.రైతాంగానికి ఇబ్బంది లేకుండా యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే సొంత నిధులతో ఎక్స్కైయిటర్ ని ఏర్పాటు చేసి పంట పొలాలలో వచ్చిన నీటిని తొలగించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

కైలాసగిరి కొండపై టూరిస్టు బస్సు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స పొందుతున్న 18 క్షతగాత్రులను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, చికిత్స అందిస్తున్న తీరును పర్యవేక్షించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం జరగకుండా పక్కన ఉన్న గోడకు గుద్దేసి ప్రమాదం భారీగా జరుగకుండా నియంత్రించారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడం కారణంగానే ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు.

ప్రజా సమస్యలకు చట్టపరిధిలో సత్వర పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక పాటిల్ హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్రావు, ఎస్సై దివ్య పాల్గొన్నారు.

ఇది కదా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే!

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతున్నట్లు తెలుస్తుంది. అనకాపల్లిలో వరుసగా అధిక వర్షాలు కురుస్తుం డటం, నదులు, కాలువలు, చెరువులు పొంగి పొర్లడం మరోపక్క వినాయక నిమజ్జనోత్సవాలు విరివిగా జరగడంతో కొప్పాక ఏలేరు కాలువ వద్ద రోడ్డు గోతులు పడి ప్రమాధకరంగా ఉండడంతో అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అయిన ఎస్ఐ తేజేశ్వరరావు చొరవ తీసుకొని నిమజ్జనోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రహదారిని స్వయంగా శ్రమించి సమీపంలోని మట్టిని సేకరించి గోతు లను పూడ్చారు. ఇది చూసిన ప్రజలలో పలువురు స్పందిస్తూ ఇది కదా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే అని ప్రశంసల వర్షం కురిపించారు. అంతేనా ఎస్ఐ తేజేశ్వం ారావు తన స్టేషన్కు వచ్చే ఫిర్యాధుదారులతో మెలిగే తీరు, కేసులను పరిష్కరించే విధానం పలువురు పోలీసులకు సైతం ఆదర్శం అని పలువురు అంటున్నారు.

వరద మృతులంతా ప్రభుత్వ హత్యలే...!

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క అధికారి కూడా జిల్లాలో కనిపించలేదన్నారు. కొవిడ్ సమయంలో ఐదు కోట్ల మంది ప్రాణాలను వైఎస్ జగన్ కాపాడారని గుర్తు చేశారని, వైఎస్ జగన్ ప్రవేశ పెట్టిన డోర్ డెలివరీ వాహనాలు సహాయక చర్యల్లో ఉపయోగ పడ్డాయన్నారు. విజయవాడలో వైఎస్ జగన్ రిటైన్ వాల్ నిర్మించకపోతే మరింత ప్రమాదం జరిగి ఉండేదన్నారు. 45 మంది మరణాలకు చంద్రబాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

పాయకరావుపేటలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్

రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత సోమవారం పాయకరావుపేటలో పర్య టించారు. విస్తరంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో పాయకరావుపేట తాండవ లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. పాండురంగ స్వామి గుడి వెనకాల పర్యటించిన అనిత అక్కడ మహిళలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. లోతట్టు ప్రాంతవాసులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదే శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలను, రోగులను సమీప పీహెచ్సీలకు తరలించవలసిందిగా అధికారులను ఆదేశించారు. టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, తోట నగేష్,గొర్రెల రాజబాబు, మజ్జురి నారాయణరావు, యాళ్ళ వరహాలుబాబు, గూటురు శ్రీను, బోడపాటి శివ దత్, మల్లపురెడ్డి రమాకుమారి, విలియం కేరి, చించలపు పద్దు, ఆచంట దొర, ముంజులూరి దుర్గ ప్రసాద్, గొల్లపల్లి నాగు,వేములపూడి అప్పారావు, ఆది, శివలంక నాగమల్లి తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం మండలంలో ..

(మొదటి పేజీ తరువాయి)

మండి పడ్డారు. అయితే పొట్నూరు గ్రామం వద్ద ఉన్న చప్టాను నిర్మించడానికి, అలాగే బుడ్డివలసగ్రామంలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న పాఠశాల భవనంలో తరగతులను నిర్వహించకుండా వేరే భవనంలో ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్వరలో ఈ పాఠశాల భవనంకు మరమ్మత్తులు చేయాలని అన్నారు. భీమిలి ఇనచార్జి రాజుబాబు, నాయకులు దామోదరరావు, నగేషకుమార్, నందీశ్వరరావు, బుచ్చిపంతులు, ఎర్రినాయుడు, శ్రీరామమూర్తి, గంగరాజు,సర్పంచ్ వెంకటరమణ,ప్రసాదు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి

- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రయత్నం- జర్నలిస్టుల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రాధాన్యత

- డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో జర్నలిస్టు డే వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

జర్నలిస్టుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. జర్నలిస్టుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సోమవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు,32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో అల్లిపురం లోనే తన కార్యాలయంలో జర్నలిస్ట్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తాను కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం కూడా జర్నలిస్టుల అభివృద్ధికి కృత నిశ్చయంతో ఉందన్నారు. 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి జర్నలిస్టులు ఒక వారిదిగా పనిచేస్తున్నారని వెల్లడించారు. సమాజానికి చేస్తున్న వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఇప్పటికీ జర్నలిస్టులలో చాలామందికి సొంత ఇల్లులు లేని వారు ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు స్థలాలు ఇచ్చేందుకు ఆలోచిస్తుందని చెప్పారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా విశాఖ జర్నలిస్టులకు జర్నలిస్టు డే సందర్భాన్ని పురస్కరించుకుని అతిథులు చేతుల మీదుగా సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు.తన పరిధి మేరకు కూడా జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి అలాగే సింహాచల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబెర్ గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ డాక్టర్ కందుల నాగరాజు చేస్తున్న సేవలు స్లాగనీయమైనవని కొనియాడారు. వార్డు పరిధి మేరకే కాకుండా దక్షిణ నియోజకవర్గం మొత్తం అంతా కూడా తన సేవలను విస్తరించాలని ప్రశంసించారు. ఆయన ట్రస్ట్ చైర్మన్ గానే కాకుండా జనసేన నాయకుడిగా అలాగే 32 వ వార్డు కార్పొరేటర్ గా ప్రజలకు విశేషంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా జర్నలిస్టులను సత్కరించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉన్నానని అంటూ జర్నలిస్టులందరికీ సహాయం చేసే మంచి వ్యక్తిత్వం డాక్టర్ కందుల నాగరాజుది అని కొనియాడారు. కార్యక్రమంలో జర్నలిస్టు శ్రీలతతో పాటు సుమారు 60 మంది జర్నలిస్టులను సత్కరించారు. శివప్రసాద్ రెడ్డి, బివి రామ్ , సాలివాహన , డాక్టర్ సునీల్ , కందుల కృష్ణ , కందుల రాజశేఖర్ , నారా నాగేశ్

రెవెన్యూ రికార్డులు తరుమారు

జలుమూరు, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో రెవెన్యూ రికార్డులలో బుముల వివరాలు అన్నీ తరుమారు అయ్యి .దేవుడు మాన్యలలో కొన్నిటీని జిరాయితిగా, జిరాయితి బుములను దేవుడు మాన్యాలఅని చూపుతున్నారు.ఇక సరైన సర్వేనెంబర్ పైనా కొన్నా భూమాలను తప్పు అని తప్పుడు సర్వే నంబర్ పైనా కొన్నా బూమలను సరి అని చూపుతున్నారు.ధినిపై కలెక్టర్కు గ్రీవెన్స్ లో రైతులు పిరాయదు చేయగా రెవెన్యూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వర్షాలకు నేలకోరిగిన పంటలను పరిశీలన

మక్కువ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

మండలంలోని శంబర గ్రామ సమీపంలోని ఇటీవల వర్షాలుతో కూడిన ఈదురగాలులకు నేలకొరిగిన మొక్కజొన్న, అరటి పంటలను ఇంచార్జ్ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం తన సిబ్బందితో శనివారం వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతీ రైతుకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా ఉద్యానవన శాఖ సమన్వయంతో నష్టపోయిన పంటలను పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదిక అందజేయాలనీ చెముడు, శంబర వీఆర్ఓ, వీహేచ్ఏ లను ఆదేశించారు. నివేదిక వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ వారికీ అందజేసిన అనంతరం, వారి ఆదేశానుసరం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి తీళ్ల ప్లోనాయుడు, హేచ్డిటి జి హేమలత, ఆర్ఐ కే స్వాతి సీనియర్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు, వీఆర్ఓ అన్నయ్యలు, వీహేచ్ఏలు నాగభూషణరవు, షణ్ముఖరావు, పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బేబీ నాయన

తెర్లాం, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

ఇటీవల వారం రోజులు తుఫాను కారణంగా భారీ వర్షాలు కురియడంతో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ రంగారావు బేబీ నాయన సోమవారం పరిశీలించారు. నందిగాం గ్రామానికి చెందిన లక్ష్మీనాయుడు చెరువు గండి కొట్టే పరిస్థితిలో ఉన్న దానిని పరిశీలించి నీరు సాధారణ స్థితికి జరిగేలా సంబంధిత అధికారులతో చర్చించారు. అదేవిధంగా గ్రామాలకు చెందిన ఆయకట్టుదారులతో మాట్లాడుతూ నీరు చెరువు గండి పడకుండా తగు రీతిలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని మీరు కంగారు పడనవసరం లేదని ఆ గ్రామ రైతులకు భరోసా ఇచ్చారు. తదనంతరం ఆ మిటీ పలు గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అధికారులకు రైతులకు ఒక సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మండల తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఇరిగేషన్ ఏఈ హరిబాబు పంచాయతీ ఈవో నీలిమ పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ విఆర్వోలు వీఆర్ఏలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మీకు తెలుసా - హెచ్ ఐ వి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం

బాలికల వసతి గృహంలో అవగాహన

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

బొబ్బిలి మండలం బాలికల వసతి గృహం లో సోమవారం హెచ్ ఐ వి మరియు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1097 అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హెచ్ ఐ వి 1097 అవగాహన కార్యక్రమాన్ని యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూ కె. ఉమా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి,హెచ్.ఐ.వి/ఎయిడ్స్, తో భాధపడుతున వారిప వారి పట్ల విపక్షణ చూపించిన వారికి పోలీస్ కేసు పెట్టడం జరుగుతుంది. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ చర్యలు టోల్ ఫ్రీ నెంబర్ 1097 ఆ నెంబర్ కి ఎవరైనా ఫోన్ చేసి హెచ్ఐవి పేషెంట్ అనే హేళన చేసిన వారికి ఈ కే ఇ టోల్ ఫ్రీ నెంబర్ కి చేసి దర్యాప్తు చేయబడుతుంది ఇది చట్టం వారిపట్ల కేసు నమోదు చేసుకోవచ్చుక్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూరించి, విద్యార్థులకు వివరించారు నిర్వహించట జరిగింది. ఈ కార్యక్రమంలో వసతిగృహం సిబ్బంది, డి. క్రిష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలి

తెర్లాం, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

ఇటీవల తుఫాన్ తాకిడి వలన ఎడతెరపలేని వర్షాలకు తాగనీరు కలు షితం కాకుండా నిరోధక చర్యలు పైన సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శి లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి పథకాలు కుళాయిలు బోర్లు లో బ్లీచింగ్ లిక్విడ్ వేసి క్లోరినేషన్ జరిపించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. అయితే బ్లీచింగ్ లిక్విడ్ క్లోరిన్ లైమ్ లేకపోతే తక్షణమే ప్రొక్యూర్ చేయించుకోవాలని ఆయన సూచించారు. అదే విధంగా గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు కోసం తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తుఫాను వర్షాలకు తాగునీరు కలుషితమైన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని అందుకు తాగునీటి శుద్ధి చేసే కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని ఆయన మరల కార్యదర్శి లకు ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టే పరిస్థితుల వల్ల ఇప్పటి నుంచి గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణాన్ని కలిగించేలా ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ మండల పంచాయతీ విస్తరణ అధికారిని ఆరు నీలిమ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వర్షాలకు రైతులంతా అప్రమత్తంగా ఉండాలి

బాడంగి, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజుల నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు పంటల కు ఎటువంటి నష్టం వాటిల్లకుండా రైతులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంఏఓకే శిరీష అన్నారు సోమవారం ఆమె బాడంగి తదితర గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఅల్పపీడన ప్రభావం తో కురుస్తున్న వర్షాలకి మండలం లో సిబ్బంది క్షేత్ర పరిశీలన చేసి పంటల పరిస్థితి ఎప్పటికప్పుడు అందించాలని కోరారు ప్రస్తుతం వర్షాలు ఎడతెరుపు లేకుండా పడటం వల్ల పంట పొలాల్లో నీరు అధికంగా చేరుతుంది కావున వర్షపు నీరు బయటకి వెళ్లే మార్గాలు చేయాలి అని సూచించారు వర్షం తరువాత వరి, ప్రత్తి పంటలకు 30కిలోలు యూరియా 15కిలోలు పోటాష్, మొక్కజొన్న ఎకరానికి 50 కిలోలు యూరియా, 20 కేజీలు పొటాషియం ఎరువులు పైపాటుగా వేసుకోవాలనీ తెలిపారువరి లో పాము పొడ తెగుళ్లు పెరిగే అవకాశం ఉన్నందున పొలం నీరు తొలగించి హెక్సకొనజోల్ 2 ఎం ఎల్ లీటర్ నీటిలో కలిపి మొదలుకి తడిచేలా పిచికారీ చేయాలన్నారు.మొక్క జొన్న ఆకు ఎండు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది కావున నివారణకు 1 ఎం ఎల్ ప్రోపికోన జల్ ఒక లీటర్ నీటిలో కలిపి మొక్కబాగా తడిసినట్లు పిచికారి చేయాలని తెలిపారుబాడంగి లో మరడాన సత్యం, శంకరావు, కోరుపల్లి అప్పలస్వామి పొలాల్లో క్షేత్ర పరిశీలన చేసి వర్షానికి నీట మునిగిన మొక్కజొన్న పంట పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారుఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వి ఏ ఏ జయలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ సీఎం వైయస్ జగన్ సాయం

– రూ. 5 లక్షల చెక్కును అందించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో జరిగిన విషాదకర ఘటనలో 17 కుటుంబాల్లో అంతులేని ఆవేదనను మిగిల్చిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. అదే ప్రమాదంలో మృతి చెందిన ఆమదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందిన పైడి రాజశేఖర్ కుటుంబాన్ని సోమవారం తమ్మినేని పరామర్శించి, రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. వైయస్సార్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. మృతిచెందిన వాళ్లకి రూ 5 లక్షలు, ప్రమాదం బారిన పడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. ఆ మేరకు ఐదు లక్షల రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి తమ్మినేని సీతారాం అందించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని, మిగిలిన రాజకీయ పార్టీలు కూడా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు. గాయపడిన వారికి మానవత్వంతో సాయం అందించాలన్నారు.ఇది రాజకీయ పార్టీల కనీస బాధ్యత అన్నారు. 17 ప్రాణాలను పొట్టన పెట్టుకున్న కంపెనీ యాజమాన్యంపై ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కనీస చర్యలకు ఉపక్రమించకపోవడం ఘోరం అన్నారు. కంపెనీ యాజమాన్యం పరిశ్రమలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవటమే, ఇటువంటి పరిణామానికి దారి తీసిందిని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, స్థానిక ఎంపీటీసీ తాండ్ర ధనుంజయరావు, బెండి జయరాం, మెట్ట వసంత, తమ్మినేని వేణు, ఎన్ని రామచంద్రయ్య, గురుగుబెల్లి అప్పలనాయుడు,కుటికుప్పల సన్యాసిరావు, మన్మధరావు, గురుగుబెల్లి చంద్రయ్య, బొడ్డేపల్లి అనిల్, స్థానిక నాయకులు హరనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైకాపా ఆపన్న హస్తం

రూ.5 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ

పూసపాటిరేగ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

కష్టసుఖాలలో ప్రజల వెన్నంటే ఉండేది ఒక్క వైకాపా మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. ఇటీవల కొన్ని రోజుల కిందట అచ్యుతాపురం రసాయన పరిశ్రమలో పూసపాటిరేగ పంచాయితీ శివారు గ్రామమైన గొల్లపేట గ్రామానికి చెందిన బమ్మిడి ఆనందరావు మృతి చెందిన ఘటన విధితమే. దీనితో వైకాపా చీఫ్ జగన్మోహన్ రెడ్డి స్పందిస్తూ పరిశ్రమలో మొత్తం 18 మంది ప్రమాద ఘటనలో మృతి చెందగా వారందరికీ ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షల చొప్పున పార్టీ తరపున ఇస్తానంటూ బాధిత కుటుంబాల వద్ద హామీ ఇచ్చారు.అందులో భాగంగా గొల్లపేట గ్రామానికి చెందిన ఆనందరావు మృతి చెందగా అతను భార్య అయిన సత్యవతికి రూ.5 లక్షల చిక్కును ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పార్టీ నాయకుల సమక్షంలో సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ పేద ప్రజల అన్నా, పేద ప్రజల కష్టసుఖాల అన్నా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎంతో మక్కువ అన్నారు. అచ్యుతాపురం ఘటనలో జరిగిన ఘోరాన్ని చలించిపోయిన జగన్మోహన్ రెడ్డి ఉదార స్వభావంతో వృద్ధుల కుటుంబ సభ్యులకు ఎంతో దాతృత్వ స్వభావంతో ఆర్థిక సాయం చేయడం గర్హనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి మహంతి జనార్ధన రావు, పూసపాటిరేగ, చోడమ్మ అగ్రహారం సర్పంచులు సీతారాం,శ్రీరామ్, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ,సురేష్, సూరప్పన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గిరిజన గ్రామాల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జగన్మోహన్రావు

కొమరాడ, సెప్టెంబర్ 9 , మేజర్న్యూస్:

మారుమూల గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన సర్వపాడు, చినఖేర్జిల, కె.కొత్తవలస, పెదఖేర్జిల గ్రామాలను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధుల ప్రభావం, ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను తనిఖీ చేసి ఏయే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి, వారికి అందజేసిన చికిత్స వివరాలు పరిశీలించి రోగులతో మాట్లాడారు. గర్భిణీల ఆరోగ్య పరిశీలన చేసి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కాన్పు పూర్తి అయ్యేవరకు వారికి పూర్తి ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వెల్నెస్ కేంద్రం వద్ద ఉన్న ఫీడర్ అంబులెన్సు పరిశీలించి ఈ వారంలో దాని వినియోగాన్ని గురించి ఆరా తీశారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి వారికి అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలపై వివరించారు. తప్పనిసరిగా ఈ సీజన్లో కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రాథమికంగా అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం పెద ఖేర్జిలలోని గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి సిక్ రిజిస్టర్ ను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను స్పష్టంగా నమోదు చెయ్యాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి జ్వరాలు ఇతర అనారోగ్య లక్షణాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, వారికి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ధనుంజయ రావు తదితరులు ఉన్నారు

రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియాకు నేతల డిమాండ్

అరకులోయ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృత్యువాత పడిన గిరిజన మహిళ కుటుంబానికి 10 లక్షల రూపాయల మేర ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు కిల్లో.సురేంద్ర, పొద్దు. బాలదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయ భవనంలో వారు విలేకరులతో సోమవారం మాట్లాడుతూ కొండ చరియలు విరిగిపడ్డ సంఘటనలో కొర్ర. కుమారి(20) అనే గిరిజన మహిళ మృతి చెందిందన్నారు. ఈ ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలైనట్టు వారు చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిసి ముద్దయిన కొండ చరియలు విరిగిపడి చట్రాపల్లి గ్రామాన్ని అతలాకుతలం చేసిందన్నారు. వరద నీటి ఉధృతితో గ్రామంలోని నివాస గృహాలు దెబ్బతినడంమే కాకుండా గిరిజనుల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతిచెందిన మహిళ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు గిరిజన గ్రామం చట్రాపల్లిలో సహాయక చర్యలు చేపట్టి బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గూడెం కొత్తవీధి మండలం, గాలికొండ పంచాయతీ,చట్రా పల్లి గ్రామంలో ముప్పై ఆదివాసి కుటుంబాలు నివసిస్తున్నాయని,ఆకుటుంబాలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించి వారి కోసం ప్రత్యేకంగా నూతన మోడల్ కాలనీ నిర్మించాలని కిలో.సురేంద్ర, పొద్దు.బాలదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మహేంద్ర తనయ నదిని పరిశీలించిన జెసి

మెలియాపుట్టి, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

మెలియాపుట్టి మండల కేంద్రంలో మహేంద్ర తనయ నది వరద ఉధృతని శ్రీకాకుళం జె.సి ఫరూక్ అహ్మద్ ఖాన్ సోమవారం పరిశీలించారు. అదేవిధంగా రట్టిని గ్రామములో మహేంద్ర నది ప్రవాహాన్ని పరిశీలించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు గ్రామంలో పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అధికారులకు పలు సలహాలు సూచన చేశారు. మెలియాపుట్టి మహేంద్ర తనయ నదిలో గత కొన్ని ఏళ్ల నుంచి పూర్వపు బ్రిడ్జి కట్టడాలు అడ్డంగా ఉండడంతో మహేంద్ర తనయ నది వరద ఉధృతి కు కోసమాల గ్రామము ముంపుకు గురి అవుతుందని , అడ్డముగా ఉన్న బ్రిడ్జి కట్టడాలను తొలగించి కోసమాల గ్రామం ముంపుకు గురి కాకుండా చూడాలని గ్రామస్తులు జెసికి విజ్ఞప్తి చేశారు. అధికారులకు విషయాల్లో అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో పారిశుధ్య పనులు, బావుల్లో క్లోరినేషన్ చేయాలన్నారు. ఆయనతోపాటు టెక్కలి ఆర్ డి ఓ సుదర్శన్ దొర, మండల స్పెషల్ ఆఫీసర్ రవి కృష్ణ, ఎంపీడీవో చంద్ర కుమారి ,తాసిల్దార్ హనుమంతరావు పలువురు అధికారులు,తదితరులు ఉన్నారు.

'పంట నష్టాలను పరిశీలించిన ఉద్యానవన శాఖాధికారిణి'

రైతుల వారీగా నష్టాలు అంచనాలు– అర్హులైన రైతుల పేర్లను పరిహారానికి సిఫార్సు– ఉద్యానవన శాఖాధికారిని ప్రత్యూష బాను

మక్కువ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

మండలంలోని శంబర, చెముడు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఇటీవల వర్షాలుతో కూడిన ఈదురుగాలులకు అరటి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం నాడు ఇంచార్జ్ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారుల బృందం పోయిన పంటలను పరిశీలించారు. తదుపరి సోమవారం నాడు ఉద్యానవన శాఖాధికారులు ప్రత్యూష బాను స్వయంగా నష్టానికి గురైన అరటి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ మేరకు రైతుల వారిగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. రైతులకు గల భూ విస్థిర్నాలను, సర్వే నెంబర్లు వారిగా పరిశీలించి జరిగిన నష్టాన్ని లెక్కించారు. అర్హులైన రైతుల పేర్లను పరిహారానికి జిల్లా కలెక్టర్కు సిఫార్సు చేయనున్నట్టు ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా శంబర ఎంపిటిసి తీళ్ల పోలినాయుడుతోపాటు గ్రామ రెవెన్యూ అధికారి అన్నయ్యలు , సర్వేయర్ శనపతి సురేష్, శంబర, చెముడు గ్రామాల హార్టికల్చర్ అసిస్టెంట్లు నాగభూషణ, షణ్ముఖరావులతోపాటు పలువురు రైతులు ఉన్నారు.

యుద్ధ స్తంభం వద్ద నేల కొరిగిన భారీ వృక్షం

దెబ్బతిన్న మోటార్ బైక్

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

బొబ్బిలిలో యుద్ధ స్తంభం వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు సోమవారం భారీ వృక్షం కూలి పోయింది. దీంతో ఇరువైపులా పలు వాహనాలు నిలిచి పోయి ట్రాఫిక్ అంతరాలయం ఏర్పడిం ది.ఈ మేరకు బొబ్బిలికి గొల్ల వీధిచెందిన సాయి కిరణ్ అనే యువకుడు మోటార్ వాహనంపై వస్తుండగా చెట్టు కూలి పడింది. అదృష్టం కొలతే సాయికిరణ్ కు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాదం లో మోటారు సైకిల్ దెబ్బతింది. అధికారులు స్పందించి వెంటనే చెట్లు తొలగించాలని కోరుతున్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన

ఎంఎల్ఏ కోండ్రు మురళీమోహన్

రేగిడి, సెప్టెంబర్09, మేజర్న్యూస్

మండలంలో మేఘా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలను రాజాం ఎంఎల్ఏ కోండ్రు మురళీమోహన్ సోమ వారం పరిశీలించారు. నాగావళి నది ప్రవాహం, శివాలయం వద్ద కరకట్టను పరిశీలించారు. అనంతరం రేగిడి వద్ద ఉన్న ఛాయన్న చానల్ ముంపు ప్రాంతాలను, పంట పొలాలను వరదలో ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించారు.వరదల వలన జరిగిన పంట నష్టాలను అంచనా వేసి నివేదికలు త్వరగా ఇవ్వాలని వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ నివేదికలు సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈయనతో పాటు మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, తహశీల్దార్ ఎల్లారావు, ఎంపిడిఓ శ్యామల కుమారి,పలుశాఖల అధికారులు, నాయకులు కర్నేన మహేష్, శాసపు గోవింద నాయుడు,బెవర రాంబాబు,నారు జనార్ధన రావు ,కర్రి రమణ, ధనుంజయ్,రాజాం మండల నాయకులు గురాన నారాయణ రావు, వంగా వెంకటరమణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వినాయక మండపం

ఆమదాలవలస, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్

ఆమదాలవలస పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక మండపం ఆకట్టుకుంటుంది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కమిటీ నిర్వాహకుడు కూన నాగు ఆధ్వర్యంలో 18 రకాల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు అయోధ్య రామయ్య మండపం, వివిధ దేవుళ్ళ చిత్రపటాలు పలువురిని ఆకట్టుకుంటుంది. ఈ మండపాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల భక్తులు తరలి వస్తున్నారు. ప్రతి ఏడాది కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా రకరకాల రూపాల్లో వినాయక విగ్రహాలను పూజలకు ఏర్పాటు చేశారు. దీంతో పాటు చిన్నారులు సైతం ఆకట్టుకునే విధంగా మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనం రోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

పంట పొలాల్లో నీటిని తీసివేయాలి

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

వర్షాలు కారణంగా ముంపుకు గురైన పంట పొలాల్లో నీటిని తీసివేయాలని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం కొర్లకోట, చీమలవలస, తొగారం, కలివరం, దూసి గ్రామాల్లో సోమవారం పర్యటించారు. వరదల వలన నీటి ముంపునకు గురి అయిన పొలను పరిశీలించి రైతులకు తగ సూచనలు అందించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణమే బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వర్షాల కారణంగా వరి పంటకు తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున రైతులు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ముంపు గురైన పంట పొలాల్లో ఎకరానికి 15 కిలోల ఫొటోస్, 20 కిలోల యూరియా జల్లు కోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఏఈఓ రమణమూర్తి, వి ఏ ఏలు పాల్గొన్నారు.

ఏపీ సీఎం సహాయనిధికి రూ1,00,000 విరాళం

ఇచ్చిన కారాడ వాస్తవ్యులు శ్రీ పిల్లమూడి రామకృష్ణ

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:



బొబ్బిలి మండలం, కారాడ గ్రామ వాస్తవ్యులు, క్లౌడ్ జెట్టా టెక్ ప్రైవేటు లిమిటెడ్ అనే సాఫ్ట్ వేర్ సంస్థ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడ ు(రాజా) స్నేహితులు పిల్లమూడి రామకృష్ణ విజయవాడ వరద బాధితుల సహాయార్థం సోమవారం ఎమ్మెల్యే బేబినాయన కి చెక్కను అందజేశారు. ఈ మేరకు తమ వంతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి రూ1,00,000 ల చెక్కును మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు సమక్షంలో గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు(బేబీ నాయన)కి బొబ్బిలి కోటలో అందజేసారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలని పంచాయతీ ప్రత్యేక అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం పరిశీలించారు. అధిక వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించే ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. కాలువలో ఉన్న పూడికలను తొలగించి, రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగింపులు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో వీధులను పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ చేయించాలని చెప్పారు. వర్షాల కారణంగా అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పప్పల రాము, వెల్ఫేర్ అసిస్టెంట్ కూన వెంకట సత్యనారాయణ ఉన్నారు.

పంట పొలాలను పరిశీలించిన నీలిమ

పూసపాటిరేగ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

ఎడతెరిపి లేని వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో మండల వ్యవసాయ శాఖ అధికారి సిబ్బంది మండల వ్యవసాయ అధికారి సిబ్బంది క్షేత్రస్థాయి పంట పరిశీలన సోమవారం చేపట్టారు. మండల వ్యవసాయ అధికారిని నీలిమ కుమిలి వారి పంటలను పరిశీలించారు. పంట పొలాల్లోకి చెరువును తలపించే విధంగా నీట మునిగిన పంటను పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. తుఫాన్ వల్ల భారీ వర్షాలు పడడంతో పంట చేయలన్ని నీట మునిగిపోయాయని, మునిగిపోయిన పంటలకు ప్రభుత్వ ఆర్థిక సాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలంటూ మండల వ్యవసాయ అధికారిని నీలిమా ముందు రైతులు కంటపడి పెట్టారు.

కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలను

పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

బొబ్బిలి కేజీబీవీ హాస్టల్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ఏపీ రెసిడెన్ స్కూల్ తుఫాన్ కారణంగా ఏమైనా డ్యామేజెస్ ఉన్నాయో! లేవా! అనే వాటిపై బొబ్బిలి ఎంపిడిఓ పి. రవికుమార్, ఎంఇఓ లక్ష్మణరావులు సోమవారం పరిశీలించారు .ఈ మేరకు శానిటేషన్ తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. తుఫాన్ వల్ల ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సంబంధించిన అధికారులును ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో రవికుమార్, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ లక్ష్మణరావు గారు.

ఖేలో ఇండియా జాతీయ స్థాయి పోటీలకు హాసిని

టెక్కలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం లొ టైక్వాండో శిక్షణ పొందుతున్న రొణగల హాసిని ఇటీవల తిరుపతి లొ జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి పోటిల్లో బంగారు పతకం సాధించి తమిళ నాడు రాష్ట్రం లొ గల దిండిగల్ లొ ఈనెల 11,12,13,14 తేదీల్లో జరగ బోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి టైక్వాండో పోటిల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున మహిళా విభాగంలొ అండర్ 14yrs క్యాడట్ ఓవర్ 59 కిలోల కేటగిరీ లొ తలబడబోతున్నట్లు శిక్షకులు నర్సిపురం శేఖర్ తెలిపారు హాసిని జాతీయ స్థాయిలో పోటీపడుతున్నందుకు DSDO డాక్టర్ కళ్లేపల్లి శ్రీధర్ అభినందనలు తెలిపారు.

ఏపీ సీఎం సహాయనిధికి రూ1,35,443 విరాళం

ఇచ్చిన బొబ్బిలి పట్టణ మెప్మా సభ్యులు.

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

విజయవాడ వరద బాధితుల సహాయార్థం బొబ్బిలి పట్టణం మెప్మా సభ్యులు రూ. 1,35,443 చెక్కును ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు సోమవారం అందజేశారు.ఈ మేరకు విజయవాడ వరద బాధితులకు తమ వంతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి రూ1,35,443/- ల చెక్కును బొబ్బిలి మున్సిపల్ కమీషనర్ శ్రీ రామలక్ష్మి చేతులమీదుగా, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్ము నాయుడు సమక్షంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ. ఎస్.కే.కే .రంగారావు బ(బేబీ నాయన)కి బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేసారు.

ఎంపీటీసీ తల్లి మృతి నివాళులర్పించిన

మాజీ ఎమ్మెల్యే తెంటు

బాడంగి, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

బాడంగి ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు మాతృమూర్తి దేవరపల్లి లక్ష్మమ్మ వృద్ధాప్యంతో ఆదివారం మృతి చెందారు ఆమె భర్త స్వర్గీయదేవరపల్లి స్వాములు పలుమార్లు బాడంగి గ్రామానికి సర్పంచ్ గా చేశారు ఎంపీటీసీ తాతగారు దేవరపల్లి సన్యాసి బాడంగి మండలం అభివృద్ధి కోసం నేడు కోట్లు విలువ చేసే భూమి గతంలో బాడంగి హై స్కూల్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణమునకు ఇచ్చారు ఆయన ఆనాడు చూపిన దాతృత్వం తో బాడంగి మండలం అభివృద్ధికి దోహద పడిందని స్థలం దాతగా ఆయన అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు సోమవారం ఉదయం డి లక్ష్మమ్మ మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబుసర్పంచ్ కండి రమేష్ మాజీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు బాడంగి యూత్ లీడర్ గుణుపూరు శ్రీనివాసరావు గుణుపూరు సూర్య ప్రకాశ్ అంబటి గణపతి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు నర్సులందరినీ రెగ్యులర్ చేయాలి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 09, మేజర్న్యూస్:

రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పని చేస్తున్న కాంట్రాక్టు నర్సులు అందరినీ రెగ్యులర్ చేయాలని వేదవతి లక్ష్మీబాయి డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధన కోసం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి వద్ద కాంట్రాక్ట్ న ర్సులు సోమవారం చేపడుతున్న నిరసనకు సంఘీభావం ప్రకటించింది. ఈ సంద ర్భంగా వేదవతి లక్ష్మీబాయి మట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య, కుటుం బ, సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 115ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా రు. జీవో నెంబర్ 115 రద్దు అయితేనే కాంట్రాక్టు నర్సులకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ఆరోగ్యపదాయని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,200 మంది నర్సులు (మేల్/ఫీమేల్) కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీజీ చేసినవారు, పీహెచ్డి చేసినవారు కోవిడకు ముందు నుంచి కూడా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు ఎంపిహెచబ్యూ పేరుతో నామమాత్రపు శిక్షణ ఇచ్చారన్నారు. వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్లో డిగ్రీ, పీజీ, పీహెచ్డి చేసిన వారితో సమానంగా నాణ్యమైన వైద్య సేవలను ఏఎన్ఎంలు అందించలేరని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయినప్పటికీ తాజాగా కూటమి ప్రభుత్వం వైకాపా హయాంలో శిక్షణ పొందిన 2,112 మంది సచివాలయ ఏఎన్ఎంలకు రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వర్తించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. వీరికి జీతంతో పాటు ప్రతి నెల 5000 రూపాయల ప్రోత్సాహం కూడా ప్రభుత్వం అందించ బోతుందన్నారు. అన్ని విధాలుగా శిక్షణ పొంది.. ప్రపంచాన్ని గడగడ లాడించిన కోవిడ్ సమయంలో కూడా కుటుంబాలను సైతం పక్కన పెట్టి తమ అమూల్యమైన సేవలను అందించిన కాంట్రాక్ట్ నర్సులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఏఎన్ఎంలకు నర్సులుగా అందలం ఎక్కించడం ఏమిటిని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమీక్షించు కోవాలన్నారు. ఏదిఏమైనప్పటికీ కాంట్రాక్టు నర్సులకు స్టాఫ్నర్సులుగా ఉద్యోగ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. స్టాఫ్ నర్స్ కు న్యాయం చేసే వరకు తెలుగు పాఠాటం కొనసాగిస్తుందని వేదవతి లక్ష్మీబాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, నర్సింగ్ స్టూడెంట్లు పాల్గొన్నారు.

మానవత్వం వికటించిన వేళ

– మతిస్థిమితం కోల్పోయిన స్త్రీని గర్భవతిని చేసిన మృగాడు–
గర్భం మోస్తున్నానని తెలియక పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

నరసన్నపేట, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్ :

మానవత్వం వికటిస్తుందా, మానవ సమాజం ఎటువైపు పోతుంది. మతిస్థిమితం కోల్పోయిన ఒక స్త్రీపై అఘాయిత్యానికి పాల్పడి గర్భవతిని చేసిన ఆ మానవ మృగం ఎవరు. తాను గర్భవతి అని తెలియక బిడ్డకి జన్మ ఇచ్చిన ఆ తల్లి మనోవేదన, ఏమి జరిగిందో చెప్పలేని అమాయకపు స్థితిలో ఆ తల్లి. సభ్య సమాజం తలదించుకోవలసిన సంఘటన, ప్రసవించిన తీరు పలువురుని విస్మయానికి గురి చేసింది. ఈ సంఘటన వివరాల్లోకి వెళితే నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో మతిస్థిమితం లేని ఒక మహిళ పండంటి మగ బిడ్డను జన్మనిచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఐసిడిఎస్ అధికారులు ఆ మహిళను బిడ్డను నరసన్నపేట ప్రాంతీయ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ముందస్తు జననం కారణంగా బిడ్డ గాలి పీల్చుకోవడంలో ఇబ్బంది పడుతున్నందున వైద్యుల్లు శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి రిఫర్ చేశారు. జరిగిన సంఘటనపై స్థానికులు విస్మయం వ్యక్తం చేశారు.ఈమె మతిస్థిమితం కోల్పోయి చాలాకాలంగా నరసన్నపేట పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ఉండేదని స్థానికులు తెలియజేస్తున్నారు. ఈమె పోలాకి మండలం పిరియాగ్రహరం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తిగా చెబుతున్నారు. ఈమెకు తల్లిదండ్రులులేరు, ఈమెతరపు బంధువులమని చెబుతూ బిడ్డను తాము పెంచుకుంటామని ఇరు వర్గాల వారు నరసన్నపేట ప్రాంతీయ హాస్పిటల్ వద్ద గలటాకు దిగారు. ఐసిడిఎస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది ఆ మగ బిడ్డను సంపూర్ణ వైద్యం అందిన తర్వాత శిశు గృహానికి తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. మతిస్థిమితం లేని ఆ మహిళకు బిడ్డ పుట్టిన సంగతి గాని తనకు ఆ బిడ్డ ఎవరు వాళ్ళు పుట్టారని విషయం గాని తెలియకపోవడం ఆ తల్లి దీనస్థితికి ఈ సంఘటన దర్పణం పడుతుంది. స్థానికులు ఐసిడిఎస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది ఈ సందర్భంగా ఈ పరిస్థితి గురించి మాట్లాడుకుంటూ బిడ్డను పెంచుకుంటామన్నవాళ్లు కొన్నాళ్లు పెంచిన తర్వాత వారిలో ఏదైనా లోపం కనిపిస్తే విడిచి పెట్టడం జరుగుతుందని దానివల్ల ఆ బిడ్డలు అనాధలుగా మారుతారని ప్రభుత్వ నిబంధన ప్రకారము శిశు గృహంలో వాళ్ళకి అన్ని రకాల సదుపాయాలతో పెంచేందుకు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

బాధిత గిరిజనుల్ని ఆదుకుంటాం: సర్పంచ్

అరకులోయ, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల నష్టపోయిన బాధిత గిరిజనులను ఆదుకుంటామని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు తెలిపారు. పెదలబుడు పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో సర్పంచ్ తన బృందంతో కలిసి సోమవారం పర్యటించి గ్రామాల పరిస్థితి. గిరిజనుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు విలేకరులతో మాట్లాడుతూ తన పంచాయతీ పరిధిలో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన కుండపోత వానలకు రెండు ఇల్లులు నేలమట్టమైనట్టు ఆయన తెలిపారు. నివాస గృహాలు కోల్పోయి వీధిన పడ్డ గిరిజనులకు తన వంతుగా కొంత ఆర్థిక సాయం చేశామన్నారు. భారీ వర్షాల కారణంగా గిరిజనులు కాయకష్టం చేసి పండించిన పంటలకు నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. తన పంచాయతీకి చెందిన అన్ని గిరిజన గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన గిరిజనులను గుర్తించి నష్టంపై అంచన వేయనున్నట్టు ఆయన తెలిపారు. నష్టం పై నివేదిక రూపొందించి సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ మేరకు గిరిజన గ్రామాల్లో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని వైద్యాధికారులను కోరినట్టు సర్పంచ్ పెట్టెలి.దాసు బాబు తెలిపారు. ఈ పర్యటనలో పెదలబుడు పంచాయతీ కార్యదర్శి భగత్ రామ్, వార్డు మెంబర్లు నాగరాజు, కిముడు.త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపురం గ్రామస్థుడు వేదుల నరసింహంకి ఏయూ డాక్టరేట్

లక్కవరపుకోట, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ పరిశోధక విద్యార్థి, లక్కవరపుకోట మండలం శ్రీరాంపురం గ్రామస్తుడు వేదుల వి. ఎస్.వి నరసింహం కు డాక్టరేట్ లభించింది. ఏయు జర్నలిజం విభాగ ఆచార్యులు, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఇన్చార్జి విసి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి పర్యవేక్షణలో "ఉత్తరాంధ్రలోని టెలివిజన్ జర్నలిస్టుల వృత్తిపరమైన పాత్ర– అవగాహన, వృత్తిపరమైన ప్రమాదాలు– ఉద్యోగ సంతృప్తి" అనే అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయ రావు నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను నరసింహం స్వీకరించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 80 శాతం మందికి పైగా టెలివిజన్ జర్నలిస్టులు కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్నారని, వీరికి వృత్తిలో తగినంత సంతృప్తి లేదని తన పరిశోధనలో గుర్తించారు. టెలివిజన్ జర్నలిస్టులకు వేజ్ బోర్డ్ ను అమలు చేయాలని ఈ రంగంలో యువత అడుగుడే విధంగా తగిన ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. తాము నిర్వహిస్తున్న వృత్తిలో కలిగే సంతృప్తి వారి నిత్యజీవనం, ఆరోగ్యం పై ప్రభావం చూపుతోంది. నిర్ధిష్ట సమయం కన్నా అధికంగా టెలివిజన్ జర్నలిస్టులు పనిచేస్తున్నారని, వీరికి అదనపు పనికి అదనపు వేతనం మాత్రం అందడం లేదని గుర్తించారు. సృజనాత్మక వృత్తిగా నిలిచే ఈ రంగంలో వారికి అవసరమైన వర్క్ ఎన్విరాన్మెంట్ మెరుగుపరచాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టెలివిజన్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన చట్టాలను చేయాలని సూచించారు. మహిళలు ఈ రంగంలో పనిచేస్తున్న దృష్ట్యా వారికి కార్యాలయాల్లో చైల్డ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నరసింహం ను ఏయు వి.సి ఆచార్య జి.శశి భూషణ రావు, విభాగాధిపతి సి.ఎం.వినయ కుమార్, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య చల్ల రామకృష్ణ, విభాగ ఆచార్యులు టి.విజయలక్ష్మి, విభాగ పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

ఎపిఐఐసి(గ్రోత్ సెంటర్)కి నిలిచిన నీటి సరఫరా

ఇబ్బందులు పడుతున్న కార్మికులు

బొబ్బిలిరూరల్, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

గత మూడు రోజులుగా పడుచున్న గాలి వానలు వలన ఎపిఐఐసి బొబ్బిలి గ్రోత్ సెంటర్ యొక్క నీటి సరఫరా కాకపోవటంతో రెండు రోజులు నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక పరిశ్రమలు వారికి జోనల్ మేనేజర్ మురళి మోహన్ సమాచారం ఇవ్వటం జరిగింది. పరిశ్రమలులో పనిచేస్తున్న వారికి కనీస అవసరాలుకు కూడా ఇబ్బందికి గురైతున్నారన్నా విషయం శ్రీకాకుళం జోనల్ కార్యాలయం ఇంజనీరింగ్ విభాగంనకు చెందిన జోనల్ మేనేజర్ బడగల హరిధరరావుకు మురళి చెప్పగానే హుటాహుటనే బొబ్బిలి గ్రోత్ సెంటర్ పంప్ హౌస్ మరియు వేగావతి నదిలో వున్న ఇంఫిల్టరేషన్ వెల్స్ (నీటి బావులు) ఎంతో క్లిష్ట తరమైన 3 కిలోమీటర్లు మార్గములో కొంత మార్గం ట్రాక్టర్ సహాయంతో మిగతా మార్గాన్ని కాలిబాటలో వెళ్లడం జరిగింది. అనంతరం జెఇ రాజేష్ కు కాంట్రాక్టర్ నూతన్కు, వాళ్ళు సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చి పెద్ద సమస్య నుండి బయట పడేటట్లు చేసిన హరిధర రావు పరిశ్రమల యజమానులు, మురళి మోహన్ తో పాటు సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ఇంతకుముందు కూడా ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో హరిధర్ తన నైపుణ్యంతో చాలా చాకచక్యంగా వ్యవహరించిన సందర్భాలు వున్నాయి.

ఘనంగా గణనాథుని ఊరేగింపు

తెర్లాం, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

మండలంలో పలు గ్రామాల లో గణనాథుని ఊరేగింపు చేసి నిమజ్జనం కార్య క్రమం అంగ రంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాముల వలస గ్రామంలో బాలభక్త వినాయకుని సంఘం గణనాథుని మూడు రోజులు పూజించి నిమజ్జనం కోసం కోలాటం నృత్యాలు మందుగుండు సామాగ్రిని కాల్చి గణపతి నీ భక్తి శ్రద్ధలతో ఊరేగింపు చేశారు. వినాయకుని విగ్రహాన్నీ పుర వీధుల్లో తిరుగుతూ ఆట పాటల మధ్య నిమజ్జనం జరిపారు. అలాగే పలుగ్రామల్లో త్రి రాత్రి మహోత్సవాలు నిర్వహించి నిమజ్జన కార్య క్రమం నిర్వహించారు.

బ్రిడ్జి క్రింద పేరుకు పోయిన నీటిని తొలగించిన అధికారులు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

మండలము లోని సోంపురం గ్రామం ఎల్ కోట సరిహద్దు లో గల రైల్వే అండర్ బ్రిడ్జి లో భారీవర్షాల కారణముగా నీరు ఎక్కువ చేరిపోయి రాక పోకలకు అంతరాయం కలగడం తో మండల నోడల్ అధికారి (డి ఈ ఓ) ప్రేమ కుమార్ ఆధ్వర్యములో రైల్వే అధికారుల సహాయముహో నీటిని మోటారు ద్వారా బయటకు తోడించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేసారు ఈ కార్యక్రమం లో ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు ఎంపీడీఓ రూపేష్ తహసీల్దార్ ప్రసాద్ రావు ఇతర అధికారులు పాల్గొన్నారు మున్ముందు ఎప్పుడూ లేని విదంగా అధికారులు స్పందన పట్ల ప్రజలు హర్షము వ్యక్తం చేస్తున్నారు.

గొడుగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, సెప్టెంబర్09, మేజర్న్యూస్:

బొబ్బిలి పట్టణం 5వ వార్డు చిన్నబజారు సెంటరులో చిరు వ్యాపారస్తులు కు సోమవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) గొడుగు లు పంపిణీ చేశారు.ఈ మేరకు బజారు లో చిరు వ్యాపారులు ఎండకు, వానకు తడుస్తూ ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళడంతో గొడుగులను కొనుగోలు చేసి చిరు వ్యాపారులుకు అందజేశారు.

ప్రజలు అధికారుల సూచనలు పాటించాలి

మెలియాపుట్టి, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వంశధార టెక్కలి ఈ.ఈ శేఖర్ బాబు అన్నారు. సోమవారం మెలియాపుట్టి తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై లోతట్టు ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మహేంద్ర తనయ నది పరిసర గ్రామాల ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేయాలని తెలియజేశారు. రట్టిని గ్రామంలోని మహేంద్ర తనయ నదిని పరిశీలించారు.ఒరిస్సా ప్రాంతంలో అత్యధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహేంద్ర తనయ నదిలో వరద ఉధృతి పెరగవచ్చునని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయనతోపాటు మండల ప్రత్యేక అధికారి రవికృష్ణ, తాసిల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో చంద్రకుమారి, ఇంచార్జ్ ఈవోపిఆర్డి తిరుపతి పట్నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వైకుంఠరావు పలువురు అధికారులు ఉన్నారు.

20 వేలు ఆర్థికసాయాన్ని అందించిన సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 9, మేజర్న్యూస్:

శ్రీకాకుళం జిల్లా, సింగుపురం గ్రామానికి చెందిన కోట.నాగరాజు, గతవారం రోణంకి గ్రామ కూడలి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో గాయపడి, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం జేమ్స్ వైద్యశాలకు చేరగా, పరిశీలించిన వైద్యులు తలకు బలమైన గాయమైందని 48 గంటలు వేచిచూడాలన్నారు. తండ్రి రిక్షా కార్మికుడు కాగా, నాగరాజు అద్దెకి ఆటో నడుపుతుంటారు. పేద కుటుంబం కావటంతో, అందులోనూ కుటుంబానికి అండగా ఉన్న నాగరాజుకు ప్రమాదం జరగటంతో, గ్రామస్థులు సహాయం కోసం సిక్కోలు స్వచ్ఛంధ సేవాసమితిని సంప్రదించగ, స్పందించిన సభ్యులు, మిత్రులు, దాతలు సహకారంతో సమకూర్చిన 20 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని జేమ్స్ వైద్యశాలకు వెళ్లి సోమవారం కుటుంబ సబ్యులకు అందించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ జరిగిన ఆటో ప్రమాదంలో నాగరాజుకు తలతోపాటు, చేతులు, కాళ్లకు కూడా గాయాలయ్యాయని, కాలు కూడా విరిగి ప్రస్తుతం చికిత్స పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పి.అవినాష్, బి.చంద్ర శేఖర్, పి.చరణ్, పి.వరప్రసాద్, డా. బ్రహ్మం తదితరులు పాల్గున్నారు.

సి.యం సహాయ నిధికి ఐ.ఎం.ఏ రూ.1.25 లక్షలు

పార్వతీపురం, సెప్టెంబరు 9, మేజర్న్యూస్:

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను అన్ని వర్గాల పెద్దలు అప్పన్న హస్తన్ని అందిస్తున్న విషయం విధితమే. జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో పోర్చలేకపోయినా తమ వంతు చేయూతగా పెద్ద మనసుతో ఎంతోమంది ముందుకు వచ్చి ఆర్థికంగా ఇతర మార్గాల ద్వారా చేతనైనంత సహాయ సహకారాలను అందిస్తున్న విషయం శుభ పరిణామం. అందులో భాగంగా పట్టణంలోని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమ వంతు సాయంగా 1,25,000 నగదును సంబంధిత చెక్కు జిల్లా కలెక్టర్ నకు సీఎం సహాయ నిధి కింద జమ చేసి సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. . ఈ మేరకు చెక్కును సోమ వారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ కు కలెక్టర్ కార్యాలయంలో ఐ.ఎం.ఏ అధ్యక్షులు డా.యాళ్ళ వివేక్, కార్యదర్శి డా.వాసుదేవ రావు, సభ్యులు అందజేసారు. సహాయ నిధికి చెక్కును అందించడం పట్ల జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా నుండి సహాయ నిధికి అందించడం ఆనందంగా ఉందని, ఉదారత కలిగిన సంఘాలు, వ్యక్తులు ముందుకు రావడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎం.ఏ సభ్యులు డా.బి వాగ్దేవి, డా.వై.విపద్మజ, డా.డి.ప్రతిమా దేవి, డా.హేమంత్, డా.పవన్ కుమార్, తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ 17వ బ్యాచ్

ప్రారంభోత్సవ కార్యక్రమం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 09, మేజర్న్యూస్:

ఏపీఎస్ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు 17వ బ్యాచ్ కు ఇచ్చే శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీ ఏ.విజయ్ కుమార్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతను మాట్లాడుతూ డ్రైవింగ్ అనునది చాలా కష్టతరమైనదని మన శరీరములో చాలా అవయవాలు సమన్వయము చేసుకొని డ్రైవింగ్ చేయాలని ,ట్రాఫిక్ సిగ్నల్ లు పాటించి డ్రైవింగ్ చేయాలని ఈ నెలరోజుల పాటు క్రమశిక్షణ తో నేర్చుకోవాలని తెలియజేశారు.ఈ క